మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 7 - నవంబర్ - 2024 : పేజీలు 8

# టిటిడి పాలకమండలి తొలి సమావేశంలో ఎంఎస్ రాజు

✦ చైర్మన్ బిఆర్ నాయుడుకు శుభాకాంక్షలు



**మడకశిర, నవంబర్ 06, మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కొత్తగా తిరుమల తిరుపతి దేవస్థానములు పాలక మండలిని ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. ఈనేపథ్యంలో బుధవారంపాలకమండలిచైర్మన్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం

మిగతా 2లో

# మంత్రి సవిత మానవత్వం

- తాడేపల్లి హైవేపై రోడ్డు ప్రమాదం
- నలుగురు మహిళలను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు ఒకరి పరిస్థితి విషమం
- క్షతగాత్రులను దగ్గరుండి తన వాహనంలో మంగళగిరి ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించిన మంత్రి సవిత
- ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వారికి పరామర్శ
- మెరుగైన వైద్యమందించాలని వైద్యులకు ఆదేశం



**పెనుకొండ నవంబర్ 6 మనంన్యూస్ :** రాష్ట్ర బీసి సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత మరోసారి మానవత్వం చాటు కున్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నలుగురు మహిళలనుతన వాహనంలో స్వయంగా దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు. బుధవారం సాయంత్రం తాడేపల్లి సమీ పంలోని కుంచన పల్లి జయభేరి అపార్టుమెంట్ లో పనికోసం వచ్చిన నలుగురు మహిళలు తమ ఇళ్లకు బయలుదేరారు. జయభేరి అపార్టుమెంట్ ఎదురుగా ఉన్న హైవేను దాటుతుండగా, విజయవాడ నుంచి గుంటూరు వెలుతున్న ఆర్టీసీ బస్సు నలుగురు మహిళలను ఢీకొట్టింది. దీంతో

మిగతా 2లో

వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్లు, ఎండ్ల బండ్లపై

# ఇసుకను ఉచితంగా తీసుకొని వెళ్లవచ్చు

✦ ప్రకృతి సహజ సిద్ధమైన ఇసుకను ఉచితంగా వినియోగదారులకి అందుబాటులో ఉంచుతాం
✦ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్...
✦ జిల్లా సరిహద్దు ప్రాంతాలలో పటిష్టమైన నిఘ ఏర్పాటు చేయుచున్నాము...
✦ జిల్లా ఎస్పీ వి రత్న



**పుట్టపర్తి, నవంబర్ 6 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పారదర్శకంగా ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జీవో నెంబర్ 66, 25.10.2024 సవరించబడిన నూతన ఉచిత ఇసుక పాలసీ - 2024 ద్వారా సినరాజ్, ఎం డి ఎఫ్ మరియు ఎంఈఆర్ఐటి చార్జీలు తొలగించి ప్రజలపై ఇసుక భారం ను తొలగించారని తెలియ చేశారు. స్థానిక అవసరాలకు ఎద్దుల బండ్లు మరియు ట్రాక్టర్ల ద్వారా ఉచితంగా తీసుకువెల్ల వచ్చు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో ఉచిత ఇసుక అమలపై డి ఎల్ ఎస్ సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా గనులు శాఖ అధికారి పెద్దిరెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఇసుక బుకింగ్‌ను నమోదు చేయడానికి మీరు జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లేదా పంచాయతీ సెక్రెటరీ ఇసుక బుకింగ్ రిజిస్ట్రేషన్ కోసం స్థానిక సంస్థ అధీకృత అధికారికి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. ఇసుక బుకింగ్ నమోదు కోసం సంబంధిత మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, పోలీస్ శాఖ, పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి ఒకరోజు ముందు ఇసుక బుకింగ్‌కు వివరాలను వినియోగదారులకు తెలియజేయవలసిందిగా బాధ్యత అధికారులపై ఉన్నదని తెలిపారు. ఇసుక నాణ్యత కోసం లేవనెత్తిన ఫిర్యాదు. పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్‌లను పరిష్కరించి వినియోగదారులకి నాణ్యమైన ఇసుకను సరఫరా చేయాలని అందుకు పూర్తి బాధ్యత మైనింగ్ శాఖ అధికారులు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రవాహాలకు ఆనుకుని ఉన్న గ్రామాల పరిధిలోని వ్యక్తిగత ఉపయోగం లేదా సమూహ పనుల కోసం వినియోగదారులచే ఇసుకను తీసుకొన వచ్చును. మాన్యువల్‌పద్ధతులు ఎద్దుల బండ్లు/ట్రాక్టర్ల ద్వారా మనుషుల ద్వారా త్రవ్వకం జరిపి రవాణా చేయడం అనుమతించబడుతుంది. కానీ యంత్రాల ద్వారా ఇసుక రవాణా అనుమతించబడదు.. గ్రామ ప్రాంతాల్లో స్థానిక ఉపయోగం కోసం ఇసుక వెలికితీత కోసం ఆన్‌లైన్‌లో లేదా గ్రామ సచివాలయాల్లో వినియోగ దారుల ద్వారా సమాచారం అం ది ం చబడాలి. ప్రవాహాలకు ఆనుకుని

మిగతా 2లో

# నూతన వైఎస్ఆర్సిపి కార్యాలయం ప్రారంభం



✦ ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్
✦ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా
✦ త్వరలో గ్రామస్థాయి నుండి... నియోజకవర్గస్థాయి వరకు కమిటీలు వేస్తాం
✦ కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ఎక్కడికక్కడ నిలదీయండి... వైసీపీ శ్రేణులకు దిశా నిర్దేశం
✦ వైసీపీ నాయకునికి కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా నాకు తెలపండి...భయపడే ప్రసక్తే లేదు
✦ ఎంతటి వరకయినా పోరాడుదాం... వైసీపీ శ్రేణులకు భరోసా
✦ మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్..



**గోరంట్ల నవంబర్ 6 మనం న్యూస్ :** పార్టీ కోసం కష్టపడే కార్యకర్తను కాపాడు కుంటామని, ఎవరికి సమస్య వచ్చినా ఎంతటి వరకైనా పోరాడుదామని, కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ఎక్కడికక్కడ నిలదీయండి అని మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్ పేర్కొన్నారు. బుధవారం గోరంట్ల పట్టణంలోని చిత్రావతి నది ఒడ్డున అరుణ రెడ్డి కాంప్లెక్స్‌లో వైఎస్ఆర్సిపి కార్యాలయాన్నిమండలకన్వీనర్ వీరనారా యణ రెడ్డి, పట్టణ కన్వీనర్ మేదర శంకర ఆధ్వర్యంలో మాజీ మంత్రి, పెను గొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి వినాయకునికి పూజలు నిర్వహించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి, మండల కన్వీనర్, పట్టణ కన్వీనర్ సంయుక్తంగా మాట్లాడుతూ వైయస్సార్సీపి నూతన కార్యాల యాన్ని ప్రారంభించడం సంతోష దాయకంగా ఉందని, ఉషమ్మ నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని, ఇప్పటివరకు మండల పరిధిలో ఏ సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు హాజరై పార్టీ నాయకులకు కార్యకర్తలకు భరోసా నింపుతూ... అదేవిధంగా

మిగతా 2లో

# ప్రభుత్వ కార్యక్రమాలను అందిపుచ్చుకోవడంలో మహిళలు ముందుండాలి..స్వశక్తితో నిలబడాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, నవంబర్ 06 మనం న్యూస్ ప్రతినిధి :** మహిళలు బాగా చదువు కోవాలని, స్వశక్తితో ఎదగాలని,ప్రభుత్వ కార్యక్రమాలను అందిపు చ్చుకోవడంలో ముందుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం రూరల్ పరిధిలోని పంగల్ రోడ్‌లో గల టీటీడీసీ కేంద్రంలో నిర్వహించిన ప్రశాంతి జిల్లా పరస్పర సహాయ సహకార సంఘాల ఫెడరేషన్ లిమిటెడ్ 20వ వార్షికోత్సవ మహా సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్రంలోనేకాకుండా దేశంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో మండల, జిల్లా సమైక్యలు ఏర్పాటు చేయడం,

మిగతా 2లో



# టిటిడి పాలకమండలి తొలి సమావేశంలో ఎం ఎస్ రాజు

ఘనంగా నిర్వహించారు. అనంతరం చైర్మన్ బిఆర్ నాయుడు అధ్యక్షతన మొట్టమొదటిసారిగా కొలువుతీరిన సమా వేశంలో మడకశిర శాసనసభ్యులు, రాజు పాలకమండలి సభ్యుని హెూదాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ భక్తులకు పూర్తిమేలు చేసే విధంగా స్వామివారి దర్శనం, తిరుమలలో భక్తులకు అందించే సేవలను మెరుగైన ఏర్పాట్లుకు చర్యలు చేపట్టాల న్నారు.గత పాలకమండలి చేసిన తప్పిదాలను పూర్తి ప్రక్షాళన చేసి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పాటుపాడుదామన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి సేవా చేసే భాగ్యం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్ వారి నేతృత్వంలో మంచి పాలకమండలిగా పేరు తెచ్చుకునేందుకు కృషి చేస్తామని ఆయన ప్రతిన భూనారు.సమావేశం అనంతరం టిటిడి నూతన చైర్మన్ బిఆర్ నాయుడు వారి క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశమై శాలువా కప్పి, పూలబొకేనందించి ఘనంగా సత్కరించారు. ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.

# మంత్రి సవిత మానవత్వం

వారు తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో అటుగా వెలుతున్న మంత్రి సవిత తక్షణమే స్పందించారు. క్షతగాత్రులను ఓదర్చుతూ తాను ఉన్నానని భరోసా కల్పించారు. 108 వాహనం వచ్చే వరకు ఆగకుండా, క్షతగాత్రలను తన వాహనంలోనే మంగళగిరి ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించా రు. వేరే వాహనంలో మంగళ గిరిలోని ఎన్ఆర్ఐ ఆసుపత్రికివెళ్లిక్షతగాత్రులను పరామర్శిం చారు. బాధితులకు మెరుగైన వైద్యమందించాలని వైద్యులకు ఆదేశించారు. ఓ మహిళ పరిస్థితి తీవ్రంగా ఉందని వైద్యులు తెలిపారు. తక్షణమే స్పందించి, క్షతగాత్రులను తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించిన మంత్రి సవితపై వాహన చోదుకులు, స్థానికులు ప్రశంసలు కురిపించారు. రోడ్డు ప్రమాదంతో తాడేపల్లి హైవేపై కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.ప్రమాదంలో గాయ పడినవారు ఆదిలక్ష్మి, నారాయణమ్మ, సరస్వతి, నారాయణమ్మ అని జయభేరి సిబ్బంది తెలిపారు.



# ప్రభుత్వ కార్యక్రమాలను అందిపుచ్చుకోవడంలో మహిళలు ముందుండాలి..స్వశక్తితో నిలబడాలి

అందులో మహిళలను విరివిగా సభ్యులుగా చేయడంలో జిల్లా ముందంజలో ఉందన్నారు. ఇందుకు తనకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఈ సమయంలో తనకు తన అమ్మ గుర్తొచ్చిందన్నారు. మహిళలు ఎప్పుడూ చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని, చదువుకుంటే గౌరవం వస్తుందని, ఆదాయం వస్తే వారి కాళ్లపై నిలబడతారని, సొంతంగా నిర్ణయం తీసుకునే శక్తి వస్తుందని మా అమ్మ ఎప్పుడూ చెబుతూ ఉండేదని ఆయన గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సంఘంలో రుణాలు తీసుకుని ప్రతి మహిళ ఎంతో సాధన చేసి సొంత కాళ్లపై నిలుచున్నారన్నారు.ప్రతి ఒక్కరూ విభేదాలు పక్కన పెట్టి సంఘముగా ఏర్పాటై రుణాలు తీసుకొని అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు రావాలంటే ఎంతో కృషి అవసరం అన్నారు.ప్రశాంతి జిల్లా సమైక్య ఏర్పాటై 20 సంవత్సరాలు పూర్తయిందంటే గర్వంగా ఉందన్నారు. ఎంతో నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేసి ఈ స్థాయిలో నిలవడం గొప్ప విషయమన్నారు. ఇలాగే ముందుకెళ్లాలని, ఇందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు కావాల్సిన సహాయ సహకారాలను సంబంధిత అధికారులు అందించాలన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని, వారి కాళ్ళపై స్వశక్తితో నిలబడాలన్నారు. మహిళలు బాగుంటే కుటుంబం బాగుంటుందని, తద్వారా గ్రామం, దేశం బాగుంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను అందుకోవాలని, మహిళలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణానికి అవసరమైన రుణాలు మంజూరు చేస్తున్నామ న్నారు. దీపం – 2, ఉపాధి హామీ, ఇతర ప్రభుత్వ పథకాలపై సమావేశాలను జిల్లా, మండల, గ్రామ సమైక్యలలో నిర్వహించి వాటి పట్ల అందరికీ తెలపాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి స్వయం సహా యక సంఘాల



మహిళలకు రుణాలు అందిం చడంలో జిల్లా ముందుండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను ప్రశాంతి జిల్లా సమాఖ్య తరఫున సంఘాల సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, ప్రశాంతి జిల్లా సమైక్య అధ్యక్షురాలు శేకున్ బీ, ఉపాధ్యక్షురాలు సుజాత, రెడ్ సంస్థ ప్రతినిధి భానుజా, కార్యదర్శి రాధ, అకౌంటెంట్ ప్రమీలమ్మ, సభ్యులు సుహాసిని, లలిత, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో, ఎస్సై, ఆధ్వర్యంలో కోన ఆశ్రమ బాధ్యతల స్వీకరణ

## దత్తానంద స్వామీజీ



**చెన్నేకొత్తపల్లి నవంబర్ 6 మనంన్యూస్ :** కోన కన్వాశ్రమము నందు బుధవారం పెనుకొండ మండల ఎమ్మార్వో శ్రీధర్, డిప్యూటీ తాసిల్దార్ సర్దార్ వలి, కియా ఇండస్ట్రియల్ ఎస్ ఐ రాజేష్ వీఆర్వో బషీర్, కోన ఆశ్రమ దివంగిత విష్ణు దాసు స్వామి శిష్యులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కోన భక్తాదుల మధ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోన ఆశ్రమ నిర్వహణ బాధ్యతలను శ్రీ దత్తానంద గిరి స్వామీజీకి అప్పగించారు. గత ఏడాది కాలంగా కమిటీల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్న కోణ ఆశ్రమ సమస్య బుదవారం రోజున పరిష్కారం అయింది. ఈ సమస్యను కోణ భక్తులు మంత్రి వర్యులు సవితమ్మ ద్రుష్టికి తీసుకువెళ్లడంతో మంత్రి , ఇతర ప్రభుత్వ అధికారులు గత నెల 6 వ తేదిన కోణ ఆశ్రమానికి వచ్చి, కోణ భక్తులతో సమావేశం నిర్వహించడం విధితమే. ఆ సమావేశంలో భక్తుల అందరి అభిప్రాయలు, మనోబావల మేరకు కోణలో ఎటువంటి కమిటీలు లేకుండా, ఆశ్రమ నిర్వహణ బాధ్యతలను ఆశ్రమ పీఠాదీపతులు దత్తనందా గిరి స్వామీజీ కి అప్పగించేలా తీర్మానం చేశారు. ఆ తీర్మానం ప్రకారం తహశీల్దర్ ఎస్ఐలు బుదవారం రోజున ఆశ్రమానికి వచ్చి, కమిటీ సభ్యుల నుండి కోణ ఆశ్రమ నిర్వహణ కు సంబం దించిన తాళాలు, ఆభరణలు, ధాన్యం, వాహనాల తాళాలు మొదలైన వాటిని దత్తనందా గిరి స్వామీజీ కి పంచనామ ప్రకారం అప్పగించారు. తహశీల్దర్ శ్రీధర్ మాట్లాడుతూ ఆశ్రమాన్ని నడపడం అనేది చాలా గురుతర బాధ్యత అని, ఈ రోజు నుండి కోణ ఆశ్రమ నిర్వహణ బాధ్యతలను దత్తనందా గిరి స్వామీజీనిర్వహిస్తారనితెలిపారు. కోన కన్వాశ్రమము గురూజీ దత్తానందగిరి స్వామి మాట్లాడుతూ ఆహ్లాదకరమైనవాతావరణంలో ఉన్నఈకోన కన్వాశ్రమాన్ని భక్తుల మనోభావాల మేరకు, ఆశ్రమ నిర్వహణ బాధ్యతలు స్వీకరించి కోన అభివృద్ధికి కృషి చేస్తానని దత్తా నందగిరి స్వామి తెలిపారు. అలాగే ఆశ్రమ పవిత్రతను పరిరక్షి స్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో కోణ భక్తులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వహణ సమస్యను పరిష్కరించిన మంత్రిఅధికారులుఇతర పెద్దలు అందరకి కోణ భక్తులు ధన్యవా దాలు తెలియ జేశారు.



# వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్లు, ఏండ్ల బండ్ల పై ఇసుకను ఉచితంగా తీసుకొని వెళ్లవచ్చు

ఉన్న స్థానిక సంస్థ ప్రాంతాలకు చెందని వినియోగదారులందరూ డియ లీస్సీ ద్వారా అవసరమైన అన్ని అనుమతులు కలిగి ఉన్న అధీకృత సరఫరా పాయింట్ల (రీచ్లు/డి-సిల్టేషన్ పాయింట్లు మొదలైనవి) నుండి ఇసుకను రవాణా చేయాలి.ఇసుక రవాణాదారు ఇసుకను తన స్వంత కార్మికులను ఉపయోగించి నేరుగా రీచ్ నుండి లోడ్ చేయవచ్చు లేదా నిర్దిష్ట సరఫరా పాయింట్ కోసండియలీస్సీఎంపికచేసిన ఏజెన్సీ సహాయం తీసుకోవచ్చు. దీని కోసం మొత్తాన్ని చెల్లించాలి. ఇసుక రవాణా చేసే అన్ని వాహనాలు "ఉచిత ఇసుక రవాణా వాహనం" బ్యానర్ను కలిగి ఉండాలి మరియు జిపిఎస్ ని అమర్చాలి లేదా మొబైలు లో జిపిఎస్ యపుఆన్చేసుకొని ఉండాలి .శాండ్ నోడల్ అధికారిగాజాయింట్ కలెక్టర్ ని నియామకం చేశామన్నారు.జిల్లాలో కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ శాఖల నుంచి టీంని ఏర్పాటు చేయడం జరిగిందని, వారు ఆకస్మిక తనిఖీలు చేస్తారన్నారు. వివరాలు అందించేందుకు, సులభతరం చేయడం కోసం హెల్ప్ డెస్క్ పని చేస్తుందని, అందులో అన్ని రకాల సందేహాలు నివృత్తి చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వ భవనాలు, ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను కేటాయించడం కోసం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ పై రోజువారీగా కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతోందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ మరింత బలోపేతం చేస్తామన్నారు.మండలస్థాయిలో ఎస్హెచ్ఓ, తహసీల్దార్ లు సమన్వయంతో పని చేయడం జరుగుతోందని, జిల్లాస్థాయిలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డయల్ 100, 102కి ఫోన్ చేసి ఎక్కడైనాఅక్రమతవ్వకాలు, రవాణా జరుగుతుంటేఫిర్యాదులు చేయవచ్చని, ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇసుక డెలివరీ అడ్రస్ పై మానిటర్ చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్, బ్యానర్, జీపీఎస్ లేకుండా ఇసుకను రవాణా చేసేఏ వాహనంనైనా బ్లాక్ లిస్ట్ లో ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో కరుణ సాగర్ రెడ్డి, జల వనరుల శాఖ అధికారి మల్లికార్జునయ్య, ధర్మవరం ఆర్డీవో మహేష్, పర్యావరణ అధికారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వైఎస్ఆర్సిపి కార్యాలయం ప్రారంభం

పడుకోండి నేనున్నానంటూ ధైర్యాన్ని నింపుతూ.. పార్టీ కోసమే అహర్నిశలు పని చేస్తున్న నాయకురాలు ఉసమ్మ అని, ఇప్పటికే ఎన్నో సమస్యలను తీరుస్తూ.. ముందుకెళ్తూ వస్తున్నదని, మన ముఖ్య ఉద్దేశ్యం ఉషమ్మ నాయకత్వంలో నడుస్తూ.. ఒక్కటేనని జగనన్నను సీఎం చేసుకోవడం, ఉషమ్మను మంత్రిగా చూడడమే నని వారు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ గోరంట్ల పట్టణంలో నూతన వైఎస్ఆర్సిపి కార్యాలయాన్ని నా చేతులు మీదుగా ప్రారంభించడం నాకు చాలా సంతోషంగా ఉందని, పెనుకొండ నియోజకవర్గ పరిధిలో వైసీపీ జోష్ తగ్గలేదని,ఎన్నికలకు ముందున్న జోష్ ఇప్పుడు కూడా ఉందని, ఎక్కడ నాయకులు కార్యకర్తలు పార్టీపై చూపిస్తున్న అభిమానం ఇంత అంతా కాదని, పార్టీకి, జగనన్నకు కావాలని, గతంలో జగనన్న చేసిన మే లేనని,జగనన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసినా మనతో ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని, ప్రస్తుతం మనం ఎక్కడికి వెళ్లినా ఏ ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదని, ఎన్నికల ముందు ఎవరు కనపడిన మీకు ఆ పథకం ఈ పథకం వస్తుందని, ఊదర కొట్టరే తప్పా... ఇప్పటికీ అమలు కావడం లేదని చెబుతున్నారని, స్వయానా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హెూం మంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని, ప్రభుత్వంలో ఉన్నవారే ప్రభుత్వాన్ని నిలదీసే స్థాయికి దిగజారారంటే ఏమిటి అర్థం అని,ఆమె ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ఒక కార్యక్రమానికి వెళుతూ పాఠశాలను చూసి ఇది ప్రైవేట్ పాఠశాల అని ఆశ్చర్యపడ్డ సంఘటనను ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఈరోజు బడి లేని ఊర్లో గుడి లేని ఊర్లో మద్యం షాపులు ఉన్నా యంటే గత ప్రభుత్వంలోని పని పనితీరు, ప్రస్తుత ప్రభుత్వ పనితీరని,అది మీరే అర్థం చేసుకోవాలని, బడ్జెట్లోఎక్కువశాతం మహిళలకు కేటాయించే వారిని, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలన్నీ ఏమయ్యా యని, మన నాయకులు కార్యకర్తలు ఎక్కడి కక్కడ నిలదీయాలని, ప్రభుత్వం విఫలం అవుతుందని ఉద్దేశంతో దళిత మహిళ హెూం మంత్రిగా ఉండడం వారికి ఇష్టం లేక ఆమెపై అబాండాలు వేస్తున్నారని, గతంలో అనిత మన వైసిపి వారితో తిట్టు తిట్టడమే పనిగా చేసిందని, ప్రస్తుతం తన పని తను సరిగా వివర్తించలేకపోవడమే వల్లనే ఆమె ఫెయిల్యూర్ అయిందని ఆమె తెలిపారు. ఇకనుంచి గ్రామస్థాయి నుండి పంచాయతీ నియోజకవర్గ స్థాయి వరకు కమిటీలు వేసుకుని సభ్యులు నేర్చుకొని ప్రస్తుత ప్రభుత్వ పనితీరును ఎండగట్టాలని, పార్టీ గెలుపులో ఉన్నప్పుడు అందరూ వస్తూ ఉంటారని, పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండ దండగా ఉన్న నాయకులు కార్యకర్తలు అసలైన పార్టీ నాయకులని, అటువంటివారిని గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యతనిస్తామని ఆమె తెలిపారు. మన మాజీ మంత్రి శంకరన్న కూడా మన పార్టీ వాడిని, వారిని ఎప్పుడూ మనం ఎప్పుడూ వ్యతిరేకించే పరిస్థితి లేదని , మన జగనన్న ఆదేశాల ప్రకారం ఇద్దరు సమన్వయంతో పార్టీని నడిపించుకుంటూ పోతామని, ఈ విషయాన్ని జగనన్న దగ్గర శంకరన్న తెలిపారని,వైసీపీ నాయకులకు కార్యకర్తలకుఏ సమయంలో నైనాఎంత కష్టమొచ్చినా ఉషమ్మ అన్నదన్న మాటమర్చిపోకండిఅని,పార్టీ కోసం ఎంత వరకైనా పోరాడుతామని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి అవడం ఖాయమని, రాష్ట్ర మంత్రిసవితమ్మచేసే అరాచకాలకు అంతు లేదని, రాష్ట్ర మంత్రి భర్త మద్యం షాపులు ప్రారంభించడం ఏమిటని... ఈ విషయం చాలనివారి పార్టీ ఎంత దిగజారుడు పరిస్థితికి నిదర్శనమనిఆమెతెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రివర్గ సమావేశంలో పెండింగ్ ఫీజులపై చర్చించి విడుదల చేయాలి

- విద్యారంగ సమస్యలపై చర్చించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్



**అనంతపురం, అక్టోబర్ 6 మనంన్యూస్ :** పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కొద్దిసేపు విద్యార్థి సంఘ నాయకులు పోలీసుల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓతూరు పరమేష్, సిద్దు మాట్లాడుతూ.. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో ఉన్న సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతున్నా.. పెండింగ్లో ఉన్న 3,480 కోట్ల విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని విడుదల చేయలేదని, దాంతో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు తెచ్చి కట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అదే విధంగా కెఎస్ఆర్ జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనాలు నిర్మించాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారని, ఇంత వరకు అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3 వేలకు పెంచాలని, మండల కేంద్రాల్లో ఏపీ మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, తల్లికి వందనం కింద ఇస్తానన్న 15 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, డిగ్రీలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని, ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ చదివి విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ వర్తింపచేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చలో అసెంబ్లీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. డీఆర్వో స్పందిస్తూ.. స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని, మిగిలిన సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాస్తానని తెలిపారు. కలక్టర్.. అధికారులతో రెండు రోజుల్లో చర్చలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వైటిసి రమేష్, రజిత, బంగి శివ, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, తరిమెల గిరి, జిల్లా సహాయ కార్యదర్శులు వెంకటేష్, రాచపల్లి సూర్య ప్రకాష్, శివ, భీమేష్, జిల్లా కమిటీ సభ్యులు సోము, గణేష్, మహేష్, నందు, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, విజయ్, ధన, దామోదర్, విజయ్, వలి, ఆదర్స్, తేజ, జాన్సన్, జయకృష్ణ, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీచైతన్యలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం





**అనంతపురం, అక్టోబర్ 6 మనంన్యూస్ :** శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్‌పర్సన్ ఝాన్సీ పుట్టినరోజును పురస్కరించుకొని నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైందని శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఝాన్సీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరానికి జిల్లా నలుమూలల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉద్యోగులతో పాటు మిత్రులు, శ్రేయోభిలాషులు 126 మంది రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని స్థానికంగా ఉన్న శ్రీనిత వాలంటరీ బ్లడ్ బ్యాంక్ వారు రక్తదానానికి అవసరమైన కిట్లు అందజేయగా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సహకారంతో రక్తదాతలకు పండ్లు సమకూర్చారు. వీరిద్దరికీ ఏజీఎం సుబ్బారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ, విద్యార్థి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, డీన్‌లు, ఉపాధ్యాయులు, శ్రీచైతన్య జూనియర్ కాలేజీ డీన్, ప్రిన్సిపల్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ మేరకు పదోన్నతులు చేపట్టాలి

**అనంతపురం, అక్టోబర్ 6 మనంన్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన పురపాలక నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతులు షెడ్యూల్ మేరకు నిర్వహించాలని ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబుకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక, నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ ఇదివరకే వచ్చినందున ఈరోజు జరగాల్సిన ప్రధానోపాధ్యాయుల తోపాటు, పాఠశాల సహాయకుల పదోన్నతులు షెడ్యూల్ మేరకు చేపట్టాలని తెలిపారు. చాలా సంవత్సర తర్వాత పురపాలక, నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతులను చేపట్టుతున్నందున ఆలస్యం లేకుండా జరపాలని, మొత్తం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఆర్‌డీఎంఏ వారు పదోన్నతి ప్రక్రియలో ఎక్కడ రోస్టర్ ఆగిందో రికార్డులను పరిశీలించి దాని కొనసాగించాలని, ఇదివరకే ఇతర మేనేజ్మెంట్లో ఉపాధ్యాయులు ఎవరికైనా రోస్టర్ పాయింటు కేటాయించి ఉంటే వాటిని ఒక సంవత్సరం పైగా కాలం



అయింది కాబట్టి రద్దు పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తనకు ప్రధాన కార్యదర్శి సూర్యుడు రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు అజయ్‌కుమార్, నగర అధ్యక్షులు ప్రభాకర్, వన్నూ రప్ప, మల్లికార్జున, యుగంధర్, మురళీకృష్ణ, విరుపాక్షి గౌడ్, రామకృష్ణ, నౌషద్, ఖలిముల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీకేకే విద్యార్థులకు ఉద్యోగవకాశాలు



**అనంతపురం, అక్టోబర్ 6 మనంన్యూస్ :** పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న 10 మంది విద్యార్థులు ప్రఖ్యాత సంస్థలైన రాయల్ ఎన్‌ఫీల్డ్, హోండా, టీవీఎస్‌లలో ఉద్యోగ అవకాశాలను పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్‌బాబు మట్లాడుతూ.. మెకాని కల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు మా కళాశాలలో ఉన్న శిక్షణా సౌకర్యాలు, మార్గదర్శకులు, పరిశ్రమలతో కళాశాల అనుసంధానం వంటి విధానాల వల్ల మంచి మంచి ఉన్నత ఉద్యోగ అవకాశాలకు లభిస్తున్నాయని, ఇలాంటి ప్రఖ్యాత సంస్థలలో క్వాలిటీ టెస్ట్, మెషిన్ ఆపరేటింగ్ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు మా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యార్థుల, అధ్యాపకుల ఈ ఘన విజయం పట్ల కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ బాబు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ బాల సుబ్రహ్మణ్యం, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.ప్రశాంత్ కుమార్, సహాయ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఆనంద్ డాంపెల్లా తమ అభినందనలు తెలియజేశారు.

## హెచ్‌ఎం రత్నకుమార్ మరణం బాధాకరం

**అనంతపురం, అక్టోబర్ 6 మనంన్యూస్ :** వెస్ట్ గోదావరి జిల్లా ఆగిరిపల్లి టీచ్ టూల్ శిక్షణ తరగతుల్లో ప్రధానోపాధ్యాయులు రత్న కుమార్ మరణించడం చాలా బాధాకరమని ఏపీటీఎఫ్-1938 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసనాయక్ పేర్కొన్నారు. ఈ సంఘటన పట్ల ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తూ.. రత్నకుమార్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ట్రైనింగ్ సెంటర్‌లోని అసౌకర్యాల వల్లనే ఈ సంఘట జరిగిందని భావిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెసిడెన్సియల్ మోడ్‌లో జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల శిక్షణా తరగతులు, ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. మండల లేదా జిల్లా కేంద్రాల్లో కేవలం ఆన్‌లైన్ మోడ్‌లో కానీ, నాన్ రెసిడెన్సియల్ మోడ్‌లోనే శిక్షణ తరగతులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలి

విజయవాడలో కాంగ్రెస్ పార్టీ నిరసనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి




**గుంతకల్లు నవంబర్ 6 మనంన్యూస్ :** కరెంటు బిల్లులపై పెంచిన సర్దుబాటు చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుదవారం విజయ వాడలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల తోపాటు మాజీ కేంద్రమంత్రి జెడి సేలం ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట సత్యనారాయణ, అనంత పురం జిల్లా ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి , ఎక్స్ పిసిసి నెంబర్ గాలి మల్లికార్జున,మాజీ రైతు సంఘం నాయకులు ముసలి ముసలి రెడ్డి గారి తిమ్మారెడ్డి ,విజయవాడటౌన్ ప్రెసిడెంట్ నరహరశెట్టి పాల్గొన్నారు. ఈ విజయ వాడ నిరసన కార్యక్రమంలో గుంతకల్లు, గుత్తి ,పామిడి నాయకులు గుల్ఫర్ రోషన్ జిలాన్ , బటనహాల్ మోహన్ ,మాజి మైనారిటి రాష్ట్ర సహాయ కార్యదర్శి కాధర్ వలి,రామిరెడ్డి,చంధ్ర,కుల్లయ్య,గాజుల నరసింహా ప్రతాప్ ,ఎస్ . సిరాజ్ ,అబ్రార్ అలి,సాంబ శివయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డిని కలిసిన గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి



**గుంతకల్లు నవంబర్ 6 మనంన్యూస్ :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విజయవాడ భవనంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నిర్వహించిన అన్ని జిల్లాల సమా వేశంలో బుధవారం గుంతకల్లు నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముసల రెడ్డి గారి తిమ్మారెడ్డి తన కార్యకర్తలతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి, గాలి మల్లికార్జున తన బృందంతో పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బుకే తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు, గుత్తి ,పామిడి నాయకులు గుల్ఫర్రోషన్ జిలాన్ , బటనహాల్ మోహన్ ,మాజి మైనారిటి రాష్ట్ర సహాయ కార్యదర్శి కాధర్ వలి,రామిరెడ్డి,చంధ్ర,కుల్లయ్య,గాజుల నరసింహా ప్రతాప్ ,ఎస్ . సిరాజ్ ,అబ్రార్ అలి,సాంబ శివయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపుతోనే ఆరోగ్యం

**రాప్తాడు, నవంబర్ 6, మనంన్యూస్:** పల్లె పల్లెనా పచ్చదనం పెంచితేనే నిండు ఆరోగ్యం ఉంటుందని రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్యకేంద్రము వైద్యాధికారి శివకృష్ణ, ప్రకృతి ప్రాజెక్టు, వర్ష హాస్పిటల్ వైద్యాధికారి సుప్రజ చౌదరీ, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాల్ పిలుపు నిచ్చారు. బుధవారం రాప్తాడు ఆసుపత్రిలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైద్య అధికారులు మాట్లాడుతూమొక్కలునాటడమే కాకుండా వాటికి రోజు నీళ్ళు పోసి జాగ్రత్తగా పెంచి నపుడే మంచి ఫలితాలు మనకు అందుతాయి అన్నారు. ఇంకా మరిన్ని మొక్కలు నాటాలని తెలియచేసారు. ఈ కార్యక్రమము లో ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ బాబు, ఫార్మసీ అధికారి మూర్తి, సూపర్వైజర్ నరసింహ, ఎం ఎల్ హెచ్ ఏ గోపాల్, ఏఎన్ఎం అనిత , నాగలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.



# టేకులోడులో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం



**చిలమత్తూరు, నవంబర్ 6,మనంన్యూస్ :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల పరిధిలోని టేకులోడులో బుధవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి డాట్ సెంటర్ వ్యవసాయ శాస్త్రవేత్త రామ సుబ్బయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త రైతులకు మొక్కజొన్న, వేరుశెనగ, కంది పంటల యాజ మాన్య పద్దతుల గురించివివరించారు. మొక్క జొన్నలో కత్తెరపురుగు, నిలువు తెగుళ్ళ నివారణకు పంటమార్పిడేసరియైన పరిష్కా రమని రామ సుబ్బయ్య తెలిపారు. అలాగేకత్తెర పురుగునివా రణకుఎకరానికి ఇమ మేక్టిన్ బెంజో యేట్ ఏ 80 గ్రాములు వాడాలని అన్నారు. నిలువుతెగులు తగ్గుదలకు దుక్కి చేసే సమయంలో ట్రైకోడర్మా విరిడేను పశువుల పేడ కలిపిఎకరానికి 100 కిలోలు వేసుకోవాలని, అలా కాని పక్షంలోకాపర్ ఆక్సీ క్లోరైడ్ (బ్లాయిటాక్స్) – 600 గ్రాములు/ ఎకరానికి దుక్కిసమయం లోవేసుకోవా లని సూచిం చారు. మరోవైపు రైతుల సందేహాలను నివృత్తిచేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బందిఘన జీవా మృతం, ద్రవ జీవామృతం తయారీ విధానం,వాటిఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వంశీ కృష్ణ, రైతు సేవా కేంద్రం సహాయకురాలు అశ్విని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# డాక్టర్ సురేంద్ర చేతుల మీదుగా టిడిపి సభ్యత్వ నమోదు

**హిందూపురం టౌన్ నవంబర్ 6 మనంన్యూస్ :** స్థానిక పట్టణంలో త్యాగ రాజ నగర్ ఆటో స్టాండ్ సమీపాన బుధవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర చేతుల మీదుగాటిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. అదేవిధంగా శ్రీకాంతపురం లో టిడిపి సభ్యత్వ నమోదు ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో హిందూపురం పట్టణ 29వార్డు ముక్కడి పెట్లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా జరిగింది. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం 100 రూపాయలుచెల్లించి తీసుకుంటే రూ. 5 లక్షల ప్రమాద బీమా, పిల్లల చదువుకి ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలు కల్పించనున్నారు. ప్రతిఒక్కరుతప్పకుండాటీడీపీసభ్యత్వంనమోదు చేసుకోవాలని అన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు



130 సభ్యత్వాలు చేయడం జరిగిందిసాయంత్రం ఐదు గంటల నుంచి మరల సభ్యత్వాలు చేయడం జరుగుతుందిఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులునెట్టప్ప,అమర్నాథ్,వార్డ్ఇంచార్జ్ఎన్అజమతుల్లా ఖాన్ , మైనారిటీస్ నాయకులుఅంజద్ ,మహబూబ్ బాషా ,రషీద్ ,నూరుల్లా ,జంషీద్ పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరి



– ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి – మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు

– ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిస్తే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు

**బెలుగుప్ప నవంబర్ 6 మనంన్యూస్ :** ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ఖచ్చితంగా వాడాలని బెలుగుప్ప ఎస్సై శివ పేర్కొన్నారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కచ్చితంగా లైసెన్స్ కడిగి ఉండాలని లైసెన్స్ లేకుంటే ఆటోను సీజ్ చేస్తామన్నారు. అంతేకాకుండా ఆటోలలో పరిమితికి మించి ప్రయా ణికులను తరలిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఆటో నిండా ప్రయాణికు లను తీసుకుని వెళ్లేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు అంటూ ఆయన అన్నారు. అదే విధంగా ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాల న్నారు. హెల్మెట్ ధరిస్తే ఏదైనా సం ఘటన జరిగినప్పుడు ప్రాణా పాయం నుండి బయటపడచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆటోలు గాని, ద్విచక్ర వాహనాలు నడిపే టప్పుడు మద్యం సేవించరాదని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే యాక్సిడెంట్లు జరగడానికి అవకాశం ఉంటుంద న్నారు. మిమ్ములను నమ్ముకుని మీ కుటుంబం మీపై ఆధారపడి ఉం టారని, అనుకోని విధంగా ఏదైనా సంఘటనజరిగితేకుటుంబం మొత్తం వీధులపాలు అవుతుంద న్నారు. కావున వాహనదారులు ఎవరు మద్యం సేవించకుండా వాహనాలను నడపాలన్నారు. హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపితే ఖచ్చితంగా కేసు లు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని ఆయన తెలిపారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బిజెపిపై చర్యలు తీసుకోవాలి

కర్ణాటక రాష్ట్ర దళిత సంఘర్షణ సమితి ( సాగర్ బృందం) రాష్ట్రపతికి వినతి



**బళ్ళారి, నవంబర్ 06,మనం ప్రతినిధి :** మండల కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి అడ్డుకట్టు వేయాలంటూ,రాజ్యాంగ పరిరక్షకుడు రాష్ట్రపతికి జిల్లా అధికారుల ద్వారా వినతి పత్రం పంపారు. దళిత సంఘర్ష సమితిరాష్ట్రవ్యాప్తంగా బుధవారం నిర్వహించినప్రతిఘటనలలో భాగంగా బళ్లారి నగరంలోస్థానిక అంబేద్కర్ భవన్ నుండి, కాంగ్రెస్ నాయకుడు దళిత సంఘర్ష సమితి రాష్ట్ర సంఘటనసంచాలకుడు ఏ.మానయ్య నేతృత్వంలో, వందలాదిమంది కార్యకర్తలు తీవ్ర ఆందోళనలు చేపట్టారు. అంబేద్కర్ భవన్ నుండి అర్థనగ్న రూపంలో నిరసనలు వ్యక్తం చేసి జిల్లా అధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలను ఉద్దేశించి డిఎస్ఎస్ నాయకులు ఏ మాన య్య మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఇష్టారాజ్యంగా అధికార దుర్విని యోగానికి పాల్పడడం విచారకరం అన్నారు. తన స్వార్థ రాజకీయాల కోసం కుల మతాలకు చిచ్చు పెడుతూ, ప్రజల ఆశీర్వాదంతో గెలిచి కాంగ్రెస్ పాలనలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్లను కేంద్ర విచారణ సంస్థ లు, సి.బి.ఐ, ఇన్కమ్ టాక్స్, ఈడి వినియోగించి కాంగ్రెస్ పాలనపై చిచ్చు రేపుతున్నట్టు తెలిపారు. ప్రజా బలంతో కర్ణాటక రాష్ట్రంలో గెలిచి అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పాలను అంతమందించేందుకు అనుక్షణం బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. ఏమాత్రం సంబంధం లేకపోయినా ముడా కేసులో తమ ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామంపై లేనిపోని కేసులు విచారణ సంస్థల ద్వారా ఇరికించే ప్రయత్నం చేయడం సహించడానికి సరిగా అగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాచి,అధికార దుర్వినియోగానికి పాల్పడు తున్న, బిజెపి ప్రభుత్వం పై రాష్ట్రపతి సమగ్ర విచా రణను చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధికారి ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం పంపారు. ఈ సంద ర్భంగా కార్యక్రమంలో డిఎస్ఎస్ జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు హెచ్చి గంగప్ప, దేవదాస్, సిద్ధార్థ్, దేవదాస్, కొలగల్లు మల్లయ్య, హెచ్ ఆంజనేయుల తోపాటు పలువురు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# అవగాహనతో పరిశ్రమలు నెలకొల్పాలి




**అనంతపురం, నవంబర్ 06 మనంన్యూస్ ప్రతినిధి :** పరిశ్రమలు స్థాపించే వారు ముందుగా తాము నెలకొల్పబోవు పరిశ్రమ గురించి అవగాహన చేసుకొని తదుపరి పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. నగరంలోని జిల్లా పరిశ్రమల కేంద్ర కార్యాలయంలో బుధవారం యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా జిల్లా పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ అధికారులుసంయుక్తంగా పారిశ్రామిక అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా ఏజీఎం జితేంద్ర కుమార్ మిశ్రా బ్యాంకు రుణాల గురించి తెలియచేశారు. బ్యాంకులకు సంబందించిన యూనియన్ నారి శక్తి, సువిధ, జి.ఎస్.టి.గెయిన్ పథకం, ముద్ర, స్టాండ్ అప్ ఇండియా పథకాల గురించి ఔత్సహికులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిశ్రమల అధికారి జి.ఎం. శ్రీధర్ మాట్లాడుతూ నూతన పారిశ్రామిక విధానము 2023-27 లోని పారిశ్రామిక ప్రోత్సాహకాలను తెలియజేసారు. జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె.రాజశేఖర రెడ్డి, సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమలకు కావాల్సిన అనుమతులు ఎలా పొందవచ్చున్న అంశాన్ని వివరించారు. పరిశ్రమల అభివృద్ధి అధికారి పి.రవీంద్రనాథ్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకంపి.ఎం.ఈ.జి.పిగురించి అవగాహన కల్పించారు. పరిశ్రమల అభివృద్ధి అధికారిణి భువనేశ్వరి కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కల్పించారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజరుయస్.సోనీ పారిశ్రామిక వాడలో నూతన పరిశ్రమ ఏర్పాటుకై భూమి కోసం ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలన్నది తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా మేనేజరు అశోక్, డిప్యూటీ రీజినల్ ఆఫీసర్ యధుభూషణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఏఈ జయవర్ధనరెడ్డి బాధ్యతలు స్వీకరణ

**చిలమత్తూరు, నవంబర్ 6, మనంన్యూస్ :** ఎట్టకేలకు చిలమత్తూరు మండల విద్యుత్ శాఖ ఏఈ పోస్టుకుమోక్షంకలిగింది. మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా కొత్తగా నియమితులైన జయ వర్ధనరెడ్డి బుధ వారం తన బాధ్యతలు స్వీకరించారు. చాలా రోజులనుంచి మండల విద్యుత్ అధికారి లేక పోవడంతో రైతులు, మండల ప్రజలు నానా కష్టాలు పడ్డారు. పక్క మండలాల ఏఈలు ఇక్కడ ఇన్చార్జ్ ఏఈగా కొనసాగడంతో మండల విద్యుత్ శాఖలో ఎక్కడికక్కడ సమస్యలు పేరుకు పోయాయి. ఇకనైనావిద్యుత్ సమస్యలు తీరుతాయని మండల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.



# స్వేచ్ఛను హరిస్తున్న కూటమి ప్రభుత్వం

– అనంతపురం మేయర్ వసీం




**అనంతపురం, నవంబర్ 6 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛను కూటమి ప్రభుత్వం అణచివేస్తోందని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం విమర్శించారు. బుధవారం అనంతపురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు మొఘల్ సైపుల్లా బేగ్ , నరసింహులు తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నడుస్తోందా, రెడ్ బుక్కులో రాసినటువంటి రాజ్యాంగం నడుస్తోందా అన్న అనుమానం కలుగుతుంది అన్నారు. సోషల్ మీడియాలో వైకాపా కార్యకర్తలు, సామాన్య ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తే కేసులు నమోదు చేయడం ప్రజల స్వేచ్ఛను హరించినట్లే అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కే లేకుండా చేయాలని ఉద్దేశంతోనే విచ్చలవిడిగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేయడం దారుణం అన్నారు. పోలీసులు కూడా చట్ట ప్రకారమే వెళ్లాలి గాని మరిపరిధి దాటి వెళ్లడం సరైంది కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని సమయంలో కచ్చితంగా 41ఎ నోటీసు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పును పోలీసులు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అధికారంలో రాకముందు చంద్రబాబు నాయుడు గారు సాధ్యం కానీ హామీలన్నీ ఇచ్చి సోషల్ మీడియాలో హామీలు నెరవేర్చాలని ప్రశ్నించినందుకు వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ రాజకీయం చేస్తున్నారని దుయ్య బట్టారు. ఎక్కడికక్కడ రాత్రి వేళలోనూ, ప్రయాణంలో ఉన్న వారిని, వ్యాపారం చేసుకుంటున్న వారిని, పొలాల్లో ఉన్న వారిని ఉన్నఫలంగా అరెస్టు చేసి ఎక్కడికి తీసుకెళుతున్నారో తెలియని పరిస్థితి ఉందన్నారు. శ్రీకాకుళంనుంచిఅనంతపురం వరకు ఇప్పటిదాకా 90 కేసులు వరకు నమోదు చేశారంటే రాష్ట్రంలో రాజ్యాంగం అమలు అవుతుందా అన్న అనుమానం కలుగుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా, అరెస్టులు చేసి అణగ దొక్కాలని చూసినా సోషల్ మీడియా కార్యకర్తలపై ఎన్ని కేసులు నమోదు చేసిన భయపడే ప్రసక్తే లేదన్నారు. పోలీసులు కూడా ప్రభుత్య పెద్దలు ఏది చెబితే దానికి తల ఊపడం మానుకుంటే ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం ఉంటుందని హితవు పలికారు. ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేసులు నమోదు చేసినంత మాత్రాన ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్నటువంటి వ్యతిరేకత తగ్గిపోతుందా అన్నారు.

# రీ సర్వేలో సబ్ డివిజన్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

డి.ఏ.ఓ.కతిజున్ కుప్రా

**ధర్మవరం నవంబర్ 06 మనంన్యూస్ :** భూముల రీ సర్వేకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని డిఏఓ కతిజూన్ కుప్రా ఆదేశిం చారు. ఆర్డీవో మహేష్ ఆదేశాల మేరకు డివిజన్లోని తాసిల్దారులు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లతో భూముల రీసర్వే పై బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కతిజున్ కుప్రా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్,ఆర్డీఓల ఆదేశాల మేరకు పూర్తయిన రీ సర్వే వివరాలను వెంటనే పంపాలన్నారు. ఎఫ్ లైన్స్, పట్టా సబ్ డివిజన్స్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో స్వీకరించిన అర్జీలు, సర్వీస్ లెవెల్ అగ్రిమెంటు లోపు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామసభలలో భూముల రీసర్వే గురించి వచ్చిన అర్జీలకు నోటీసులు వెంటనే జారీ చేయాలన్నారు. పొలం వద్ద హాజరైన పట్టాదారుల అందరి అంగీకారంతో నివేదికను తీసుకొని, మండల సర్వేయర్లు, తాసిల్దార్ల లాగిన్ నుండి జిల్లా సర్వే భూ రికార్డుల అధికారికి పంపి ఆయన అంగీకారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఎల్.పి.ఎం కరెక్షన్ మోడ్యూల్ ద్వారా పూర్తి చేసి రీ సర్వే జరిగిన గ్రామాలలో రైతుల సమస్యలు పరిష్కరించాల్సిందిగా సూచించారు. గ్రామ సభలలో జాయింట్ ఎల్ పి ఎం కేటాయి ంచిన, రైతుల దాఖలు చేసిన సబ్ డివిజన్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏడు మండలాల తాసిల్దార్లు, డివిజనల్ ఇన్స్పెక్టర్లు, అన్ని మండలాల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, మాస్టర్ ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థి మృతికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి సవితమ్మ

గాయాలైన పీఈటి రమేష్ కోలుకోవాలని ఆకాంక్ష




**పెనుకొండ నవంబర్ 6 మనంన్యూస్ :** రొద్దం ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో పిఈటిగా పనిచేస్తున్న రమేష్ పెనుకొండలో నివాసం ఉంటూ తన ఇద్దరు కూతుర్లను శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివిస్తున్నాడు. పెద్ద కూతురు సాయిభవిత హాకీ పోటీలలో 3,4,5 తేదీలలో నెల్లూరు జిల్లాలో పాల్గొని జాతీయస్థాయికి ఎంపిక కావడంతో వారు 6వ తేదీ ధర్మవరం వచ్చారు. అక్కడ వారి సొంతూరు ధర్మవరంలోని శివానగర్ లో కొంతసేపు ఉండి అల్పాహారం ముగించుకొని పెనుకొండకు వస్తుండగా గుట్టూరు వై జంక్షన్ సమీపాన వెనకనుంచి బొలెరో వాహనం ఢీకొట్టగా ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే గుట్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యంకోసం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. అప్పటికేసాయిభవితమరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు. తీవ్రంగా గాయపడిన రమేష్ ను మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సాయి భవితకు సంతాపంతెలియజేస్తూరమేష్ వెంటనే కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

# అక్కమ్మ గార్ల దేవాలయం రహదారి కోసం విరాళం



**పుట్టపర్తి నవంబర్ 6 మనంన్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని సుబ్బరాయునిపల్లి అక్కమ్మ గార్ల దేవాలయం వద్ద రహదారి కోసం లక్షల నూట పదహారులు విరాళాన్ని అందజేశారు. ఇదే మండలంలోని కప్పలబండ, గ్రామానికి చెందిన నారాయణస్వామి తన మనవడు దుర్విన్ పేరుమీద ఈ విరాళాన్ని అందజేసినట్లు సుబ్బరాయన పల్లి అటవీ ప్రాంతంలో ఉన్న అక్కదేవత ల రహదారి కోసం ఈ విరాళాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ విరాళాన్ని గుడి నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా కుండ్ల నారాయణస్వామి, పార్వతమ్మ, శ్రీధర ,జమున. అక్కదేవతల గుడి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు మహానంద, మేకల రాజప్ప, ముద్దల ఈశ్వరప్ప. సుందర్ రాజు. నారాయణప్ప. బొమ్మయ్య. పూజారి చినరాయుడు. రాంబాబు కుండ్ల గోవిందు ముద్దల శంకరప్ప. ముద్దుల కేశవ. మల్లారసు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు తరలిరండి

– మడకశిర వడ్డెర సంఘం నాయకులు పిలుపు

**మడకశిర, నవంబర్ 06,మనంన్యూస్:** ఇదే నెల 10న ఆదివారం కదిరి పట్టణంలో జరిగే స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న నూతన విగ్రహాన్ని ఆవిష్కరణకార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా మడకశిర వడ్డెర సంఘం నాయకులు కోరారు. మడకశిర పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో బుధవారం సాయంత్రం వడ్డెర సంఘం నాయకులు సమావేశమై విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేసేదానిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబు,మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షులు వడ్డే రఘురాం, తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ మాలేరొప్పం నాగరాజు, బూత్ ఇంచార్జి రాజు, భాజపా నాయకుడు సుబ్బారాయుడు, వైకాపా నాయకుడు దేవరాజు, పాత్రికేయులు హరీష్, నాగరాజు, ఎల్ఐసి రామచంద్ర, డీలర్ అంజమ్మలు పాల్గొన్నారు.



## ఆధార్ అప్ డేట్ కేంద్రం ఏర్పాటు చేయండి

### తహసీల్దార్‌కు సిపిఐ వినతి



**ఓడిచెరువు, నవంబర్ 06,మనంన్యూస్ :** మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక పోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరాని బుధవారం సిపిఐ నాయకులు తహసీల్దార్ అనంత అచారికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి రోజు ఆధార్ లో వివిధ రకాల మార్పులు చేర్పులు చేసుకోవాడనికి ప్రజలు నిత్యం మండలకేంద్రం లో ఆధార్ సెంటర్ అందు బాటులో లేకపోవడంతో కదిరికి పోయి ఆధార్ లో మార్పులు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఫలితంగా ప్రజలకు, విద్యార్థులకు కూడా, 1000 రూపాయలనుంచి 2000 రూపాయాలు ఖర్చు అయ్యే పరిస్థితి వస్తుంది. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొంటున్నారు. ఇటీవల ప్రభుత్వం విద్యార్థులకు ఆధార్ అప్డేట్ చేసుకోవాలని విద్యాశాఖకు ఆదేశాలు ఇచ్చింది. దీంతోవిద్యార్థుల పుట్టిన తేదీ పేరు మార్పులు, వంటి వాటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున పాఠశాలలో ఆధార్ కేంద్రలు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి,సహాకార్యదర్శిసుధాకర్, గంగులప్ప, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## స్పాంజ్ ఫ్యాక్టరీలు,క్రస్టర్ నుండి వెలువడే భారీ కాలుష్యం... పంటలు నష్టం

### నష్ట పరిహారం అందించాలి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్. లోకేష్



**డి. హీరెహాల్ నవంబర్ 6 మనంన్యూస్ :** మండలంలో ఉన్న స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలు,కంకర మిషన్ (క్రషర్)నుండి వెలువడే దుమ్ము ధూళి కాలుష్యం అయి సాగు చేసిన పచ్చని పంట పొలాల్లో చేరి పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఎన్. లోకేష్ మండి పడ్డారు. ఈ పరిశ్రమల వల్ల వెలువడే కాలుష్యంలో చేరి పరిశ్రమల చుట్టూ ఉన్న సాగు చేసిన పంట పొలాలు దెబ్బతింటున్నాయి,చుట్టు ప్రక్కల గ్రామాలలో నివాసం ఉండే ప్రజలు తీవ్ర అనారోగ్య పాలై సమస్యలు ఎదుర్కొంటున్నారు కావున నష్ట పోతున్న రైతులకు, ప్రజలకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా న్యాయం చేయాల్సిన రెవిన్యూ అధికారులు కాలుష్య నియంత్రణ అధికారులు గానీ ఇటు వైపు కన్నెత్తి చుసిన దాఖకలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల చుట్టూ పంట సాగు చేసి రైతులు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట సాగు చేశారు. కానీ పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందా రాదా అని ఆందోళనలో రైతులు ఉన్నారన్నారు. మరోవైపు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట నష్టపోతుంటే నష్టపోతున్నటు వంటి రైతులను ఆదుకోవాల్సిందిపోయి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మరి రెవెన్యూ అధికారులు ఆ పరిశ్రమలు యాజమాన్యాలతో చర్చలు జరిపి రైతులకు తగు న్యాయం చేయాల్సింది పోయి ఇప్పటివరకు అటువైపు కన్నెత్తి చూడకుండా పోవడానికి గల కారణం ఏంటని, మరి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. పరిశ్రమలు కాలుష్యం వల్ల పంట నష్టపోతున్న రైతులను ఆదుకోవడంలో రెవెన్యూ అధికారులు అవలంబిస్తున్న నిర్లక్ష ధోరణికి సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్నారు. మరోవైపు రైతులకు ఒక ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయలు వరకు పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసి ఈ పరిశ్రమల వచ్చే కాలుష్యం వల్ల కనీసం పెట్టుబడి రాకుండా నష్టపోతున్నారని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన పరిశ్రమ యజమానులు కేవలం ఎకరాకు 1800 నుండి 2000 వరకు మాత్రమే నష్టపరిహారం రైతులకు చెల్లించడం దుర్మార్గమన్నారు. రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న పంట పొలాలు కూడా పంట నష్టపరిహారం ఇవ్వవలసి ఉంది అయితే పరిశ్రమల యాజమాన్యాలు మాత్రం ఈ నిబంధనలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కనీసం రైతుకు ప్రస్తుతం అందిస్తున్న పంట నష్టపరిహారం కూడా ప్రతి సంవత్సరం అందించకుండా సంవత్సరాలు తరబడి బకాయిలు పెడుతున్నారని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు కావున ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, కాలుష్య నియంత్రణ అధికారులు తక్షణమే స్పందించి ఈ కాలుష్యం వల్ల పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవడంలో భాగంగా తక్షణమే పరిశ్రమ యజమానులతో చర్చలు జరపాలని ఈ చర్చల్లో పంటలు నష్టపోతున్న ప్రతి రైతుకు ఎకరాకి 30 వేల నుండి 40 వేల రూపాయలు వరకు పంట నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా కనీసం రెండు నెలలకు ఒకసారి అయినా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం వల్ల ఆరోగ్యాలు దెబ్బతింటున్న ప్రజల కోసం ఆయా గ్రామాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ఉచిత వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల పంటలు నష్టపోతున్న రైతులు మరియు ఆ గ్రామాల ప్రజల ఐక్యతతో ధర్నా చేపడతామన్నారు. నష్టపరిహారం అందించేలా ప్రజలకు సరైన వైద్యం అందించేలా చర్యలు తీసుకునేంతవరకు సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలను కొనసాగిస్తామని అవసరమైతే ఈ పరిశ్రమ కాలుష్యం వల్ల పంటలు నష్టపోతున్న రైతులను ప్రజలను స్వయంగా కలిసి వారి కష్టనష్టాలు తెలుసుకునేందుకు ఆ గ్రామాల్లో పర్యటించి,అవసరమైతే రైతులు ప్రజలతో సంతకాలు సేకరణ చేపడుతామని అదే విధంగా ఫ్యాక్టరీ యాజమాన్యాల పట్ల ఎటువంటి చర్యలు తీసుకుని రెవెన్యూ అధికారులు మరియు కాలుష్యం నియంత్రణ అధికారులపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి రైతులకు ప్రజలకు న్యాయం జరిగే వరకూ వారి పక్షాన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుని కుమార్తె నవ్యసాయి వివాహ వేడుకలకు హాజరు

### - మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులు



**గోరంట్ల నవంబర్ 6 మనంన్యూస్ :** గోరంట్ల మండలం దిగువ గంగంపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు యనమల సుశీల నాగభూషణ్ రెడ్డి కుమార్తె నవ్యసాయి మరియు పుట్టపర్తి మండలం బీడుపల్లి గ్రామానికి చెందిన రజిత నాగిరెడ్డి కుమారుడు చంద్రకాంత్ రెడ్డి వివాహ వేడుకలు బుధవారం మండల పరిధిలోని జీనం వాండ్లపల్లి సమీపంలో ఉన్న రాజ్ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో బంధుమిత్రులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు మాజీ మంత్రి, శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు,పెనుగొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డితో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సిపిఎం పార్టీ నిరసన విజయవంతం చేయాలి

**రాప్తాడు, నవంబర్ 6,మనంన్యూస్:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఎం మండల పార్టీ నాయకులు సావిత్రమ్మ,బాల రంగయ్య పిలుపు నిచ్చారు. బుధవారం సిపిఎం పార్టీ అనంతపురం రూరల్, రాప్తాడు మండల మహాసభలు రాప్తాడు మండలం ఆర్డిటి స్కూల్ నందు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సావిత్రమ్మ,ఎం బాల రంగయ్య హాజరు కావడం జరిగింది. నవంబర్ 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే సిపిఎం నిరసన కార్యక్రమాల్లో జిల్లా ప్రజానీకం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. అధిక ధరలను నిత్యవసర సరుకులపై మహిళలు పిల్లలు దళితులు పై జరుగుతున్న అత్యాచారాలు దాడులు అరికట్టాలని నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం యువతకు ఉపాధి నిరుద్యోగ భృతి కల్పించాలని రద్దు చేయాలని పీఏబీఆర్ కుడికాలు నుండి



49 చెరువులకు సాగు తాగునీరు ఇవ్వాలని 2023 పంటల బీమా విడుదల చేయాలని సాగు తాగునీటి రంగాలకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ రాప్తాడు మండల కార్యదర్శులు టి రామాంజనేయులు, ఎం పోతులయ్య, చంద్రిక,మండల నాయకులుపుష్పరాజు,తిరుపాలు,రాయమ్మ రాజు,గోపాల్, ప్రకాష్,సభ్యులు నారాయణమ్మ, పెద్దిరాజు, ఆదినారాయణ, వన్నూరు స్వామి, సుబ్బారావు నారాయణస్వామి, వెంకట్రాముడు,నాగరాజు ప్రతాపు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్‌కు వాల్ ఫ్యాన్‌లు పంపిణీ

**హిందూపురం నవంబర్ 6 మనంన్యూస్ :** ప్రభుత్వానికి ప్రజలకు వార్తా సేకరణలో సేవలందిస్తున్న విలేకరులకు సహాయపడడం హర్షించదగ్గ విషయమని ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. హిందూపురం ప్రెస్ క్లబ్ కు 5 వాల్ ఫ్యాన్లు బహుకరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు మేడకుర్తి హరి బిజేపి నాయకుల ఆద్వర్యంలో వాల్ ఫ్యాన్ లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. త్వరలో సీసీ కెమెరాలను కూడా బహుకరిస్తానని హరి ప్రకటించార. బుదవారంప్రెస్‌క్లబ్‌కమిటీతరుపునమేడకుర్తి హరిని పులమలతో సత్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడు రామాంజి, కార్యదర్శి ప్రశాంత్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, స్థానిక విలేకరులు పాల్గొన్నారు.



## సాగునీటి అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**కళ్యాణదుర్గం నవంబర్ 6 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక ప్రజావేదిక వద్ద జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధికి తుంగభద్ర ఎగువ కాలువ ఆధునికరణ పనులు పూర్తి చేయడానికి కాలువ క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయడానికి జిల్లాలో త్రాగునీరు సాగునీటికి సరిపోయే నిధులను రాష్ట్రబడ్జెట్లో నిధులు కేటాయించాలని జీడిపల్లి నుండి బిటిపి ప్రాజెక్టు పెట్టిన ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలనిసిపిఎం ఆద్వర్యంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పిఏ సూర్య కి వినతిపత్రం అందజేసినారు ఈ సందర్భంగాసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులను కుంటలను పూడికతీత పనులు చేపట్టి సాగునీరు అందించాలని అలాగే తుంగభద్ర డ్యామ్ కు కొత్త గేట్లు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరారు



పంట కాలువల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ఉంతకల్లు జలసాయంకు అవసరమైన నిధులను కేటాయించి పూర్తిచేయాలని నీటి ప్రాజెక్టుకు జీడిపల్లి నుంచి మొదలుపెట్టిన ఎత్తిపోతల పథకాన్ని వెంటనేప్రారంభించాలని నీటి ప్రాజెక్టు ఆయకట్టతోపాటు కళ్యాణదుర్గం రాయదుర్గం నియోజకవర్గం ఆదనంగా సాగునీరు అందిస్తూ పరిసర గ్రామాలకు తాగునీరు అందించడానికి తోడ్పడేఎత్తిపోతల పనులను వెంటనే చేపట్టాలని రైతు సామూహిక బిందు సేద్య పథకాలనుపూర్తిచేయాలని చెరువులు కుంటలను నీటిపారుదల కాలువలతో అనుసంధానం చెయ్యాలని చెరువులను మారుమతులకు ప్రణాళిక ప్రకటించి అందుకు అవసరమైన నిధులను రాష్ట్రప్రభుత్వం విడుదల చేయాలని ఉమ్మడి జిల్లాల్లో తాగునీటి పథకాల సమస్యలను పరిష్కరించాలని అదే విధంగా ఈ పథకాలను పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లాల్లో నీటి వనరుల అభివృద్ధికి చర్యులు చేపట్టాలని అందుకు అవసరమైన నిధులను రానున్న రాష్ట్ర బడ్జెట్లో కేటాయించేటట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతీసుకోవాలని కోరారు రాబోయే అసెంబ్లీసమావేశాలలో జిల్లాకు నిధుల విషయంపై ప్రభుత్వంతోమాట్లాడాలనికోరారుఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రంగనాథ్ పట్టణ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులతో జీవనోపాధి

రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు



**రాప్తాడు, నవంబరు 6, మనంన్యూస్:** గ్రామాలలోని ప్రజలందరికీ ఉపాధి పనులతో జీవనోపాధి లభిస్తోందని రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు సూచించారు. బుధవారం రాప్తాడు బీసీ కాలనీలో ఉపాధి కూలీలతో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వహిస్తున్నారు. కూలీలందరూ ప్రతిరోజు ఉపాధి పనులకు హాజరై అధికారులు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఉపాధి హామీ సిబ్బంది కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారులు, సచివాలయ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్...



**గోరంట్ల,నవంబర్ 06 మనంన్యూస్ :** గోరంట్ల మండలం లోని గంగంపల్లి కు చెందిన వైసీపీ నాయకులు నాగభూషణం రెడ్డి కుమార్తె నవ్య సాయి వివాహం పట్టణం లోని రాజ్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఉదయం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు,అలాగే ఈ కార్య క్రమంలో బీజేపీ నియోజక వర్గం నాయ కులు బొట్టు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వెంకటాచలం, లక్ష్మీనారాయణ,శంకర,షబ్బీర్,గంగాధర్,అశోక్,శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# టీటీడీ పాలక మండలి సభ్యుడు నర్సిరెడ్డిని సత్కరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం నవంబర్ 06 మనంన్యూస్ ప్రతినిధి** : తిరుమల..తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన నర్సిరెడ్డిని బుధవారం ఉదయం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్దేశంనాయకులతోకలసితిరుమలకువెళ్లి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేదగ్గుపాటి మాట్లాడుతూ నర్సిరెడ్డి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధిగా సమర్థవంతగా పని చేశారని,ఆయన కష్టానికి ప్రతిఫలంగా ఆయనకు తిరుమల వెంకటేశ్వర స్వామికి సేవ చేసుకునే భాగ్యం దక్కిందన్నారు.

# రసవత్తంగా జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్





**ధర్మవరం నవంబర్ 6 మనంన్యూస్ :** పట్టణములోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పోలీసులకు, విలేకరులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ రసవత్తంగా కొనసాగింది. ఈ క్రికెట్ మ్యాచ్ సందా రాఘవ ఆధ్వర్యంలో నిర్వహించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ను పోలీస్ జట్టు ఎంచుకున్నది. బ్యాటింగ్ విభాగంలో వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ వీరోచిత ఇన్నింగ్స్ వేశారు. ఈ క్రికెట్ మ్యాచ్ ప్రారంభకులుగా టిడిపి సీనియర్ నాయకులు కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షులు పరిశే సుధాకర్, జింకా పురుషోత్తంలు క్రికెట్ ఆడే సభ్యులతో పరిచయ కార్యక్రమం అనంతరం పోలీస్ జట్టు టాస్ గెలిచి మొదటి బ్యాటింగ్ను ఎంచుకోవడం జరిగింది. మొదటి ఓవర్ లోనే సీఐ అవుటు కాగా, పోలీసు జట్టు 14 ఓవర్లో155పరుగులుమూడువికెట్లను కోల్పోయి ంది. అత్యధికంగా సిఐ నాగేంద్రప్రసాద్ 65 పరు గులతో ఇస్సాకు 42 పరుగులతో రాణిం చారు. తదుపరి బ్యాటింగ్ దిగిన ప్రెస్ క్లబ్ జట్టు మొదటి నాలుగు ఓవర్లో బాగా రాణించినప్పటికీ జట్టులో నిలకడగా బ్యాటింగ్ చేయకపోవడం వలన 14 ఓవర్లో 97/7 వికెట్లను సమర్పించింది. విలేఖరి శంకర్ 38 పరుగులతో రాణించినప్పటికీ ఓటమి పాలు అయ్యారు. పోలీస్ జట్టు 58 పరుగులతో విజయం సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ కు దక్కింది. తదుపరి మ్యాచ్లో సందా రాఘవ టీంపాల్గొనడం జరిగింది. మొదటి బ్యాటింగ్ చేసిన మున్సిపాలిటీ 99 పరుగులు చేసింది. రెండవ బ్యాటింగ్ చేసిన సంద రాఘవ టీం నూరు పరుగులు ఛేదించింది. అన్నం సాయినాథ్ 54 పరుగులతో విజయంతో కీలకపాత్ర వహించారు. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్కుమార్,సందరాఘవ,ఎన్డి ఏ నాయకులు విజయ్ తెలియని వారిని అభినందన శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యనిర్వా హకులుగా భరతు,అన్నం సాయినాథ్,ఫయాజ్ పాల్గొన్నారు.

# ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన రక్తం

- దగ్గితే నోట్లోంచి రక్తం - మూడు నెలలుగా తీవ్రమైన ఆయాసం

- పగిలిన రక్తనాళాలను అతికించిన కిమ్స్ సవీరా వైద్యులు..కృతజ్ఞతలు తెలిపిన రోగి కుటుంబం




**అనంతపురం, నవంబర్ 06 మనంన్యూస్ ప్రతినిధి :** గత మూడు నెలలు గా తీవ్రంగా ఆయాసంతో బాధపడుతూ దగ్గుతుంటే నోట్లోంచి రక్తం పడుతున్న 62 ఏళ్ల వ్యక్తికి అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు సకాలంలో వైద్య చికిత్సలందించి ప్రాణాలు కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ మూడే సందీప్ తెలిపారు. ధర్మవరానికి చెందిన 62 ఏళ్ల రైతు గత మూడు నెలలుగా తీవ్రమైన ఆయాసంతో బాధపడుతున్నాడు. ఆస్పత్రికి వచ్చే సమయానికి అది మరింత ఎక్కువగా ఉంది. దానికితోడు దగ్గుతుంటే నోట్లోంచి విపరీతంగా రక్తం పడుతోంది. ఆయనకు గతంలో గుండె రక్తనాళాల వ్యాధి (కరొనరీ ఆర్టెరీ డిసీజ్-సీఏడీ), క్షయ (టీబీ), హెపటైటిస్ బి లాంటి సమస్యలు ఉండేవి. ఈ సంవత్సరం జూన్ 18న ఇలాంటి సమస్యే రావడంతో ఆయనకు కుడివైపు ఊపిరితిత్తుల్లో కొంత భాగాన్ని తొలగించారు. తాజాగా ఇతడికి వచ్చిన సమస్య ఏంటో తెలుసు కోవడానికి ముందుగా సీటీ స్కాన్ చేశారు. అనంతరం లోపల రక్తం కారుతుం డడంతో అది ఎక్కడినుంచి వస్తోందో తెలుసుకునేందుకు ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్టు డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టి ఆధ్వర్యంలో ఫ్లెక్సిబుల్ బ్రాంకోస్కొపీ పరీక్ష చేశారు. అప్పుడు ఊపిరితిత్తులకు వెళ్లే రక్తనాళాల్లో ఒకటి పగిలినట్లు గుర్తించారు. బ్రాంకియల్ ఆర్టెరీ ఎంబొలైజేషన్ అనే ప్రక్రియ ద్వారా పగిలిన రక్తనాళాన్ని సరిచేశారు.. ఇది చిన్నపాటి రంధ్రంతోనే చేయగల మినిమల్లీ ఇన్వేజివ్ ప్రక్రియయని ఇందులో పెద్ద కోత పెట్టాల్సిన అవసరం ఉండదన్నారు.దీనిద్వారా ఊపిరితిత్తుల్లో అసాధారణంగా పగిలిన రక్తనాళాన్ని బ్లాక్ చేయగలిగామని,ఈ చికిత్స చేసేందుకు అరగంట సమయం పట్టిందన్నారు.సాధారణంగా టీబీ లేదా బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, పొగ తాగడం వల్ల ఇలాంటి ఇబ్బంది వస్తుంది. ఈ రోగిలో ఇంతకుముందు ఊపిరితిత్తుల సమస్య ఉండడం వల్ల తలెత్తింది. ఈ సమస్యకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో అయితే రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని,కానీ, కిమ్స్ సవీరలో మాత్రం ఆరోగ్యశ్రీలోనే ఉచితంగా చేసినట్లు డాక్టర్ మూడే సందీప్ తెలిపారు.రోగికి ఇలాంటి చికిత్స చేయకుండా వదిలేస్తే, పరిస్థితి మరింత విషమించి.. ప్రాణా పాయం కూడా సంభవించేదన్నారు.. ఎప్పుడైనా తీవ్రంగా దగ్గు వస్తూ.. అందులో రక్తం కూడా పడితే ఊపిరితిత్తులకు వెళ్లే రక్తనాళాల్లో సమస్య ఉందని అనుమానించాలన్నారు.. దానికి సరైన చికిత్స చేయకపోతే రక్తం మరింత ఎక్కువగా కారుతుందని, దీనివల్ల రక్తహీనత సంభవించడంతో పాటు, ఒక్కోసారి ఊపిరితిత్తులు కూడా పాడైపోతాయన్నారు.. అప్పుడు అవి తగినంత ఆక్సిజన్ను శరీరానికి అందించలేవని,అందువల్ల బ్రాంకియల్ ఆర్టెరీ ఎంబొలైజేషన్ అనేది చాలా సురక్షితమైన, సమర్థమైన చికిత్సయన్నారు. గతంలో ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ఏ పల్మనాలజిస్టు వద్దకు వెళ్లినా, సమస్య చాలా తీవ్రమైనదని.. అందువల్ల బెంగళూరు లేదా హైదరాబాద్ వెళ్లాలని సూచించేవారన్నారు.. నేడు అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రిలో ఈ తరహా చికిత్సలు చేయగల వైద్యులతో పాటు అత్యాధునిక పరికరాలు కూడా ఉన్నాయని,దానికితోడు ఆరోగ్యశ్రీలో కూడా ఈ చికిత్స చేరడంతో..ఈరోగికి పూర్తి ఉచితంగానే వైద్య చికిత్సలు చేయగలిగామన్నారు.. ఈ తరహా సమస్యలతో బాధపడుతున్నవారు ఇకపై పెద్ద పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. కిమ్స్ సవీరా ఆస్పత్రిలో అత్యుత్తమమైన కార్డియోపల్మనరీ విభాగం ఉందని,ఇక్కడ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గుండె చికిత్సలు చేయడం జరుగుతుందని డాక్టర్ మూడే సందీప్ తెలిపారు. సరైన సమయానికి సరైన చికిత్సలందించి ఆరోగ్యశ్రీలో పూర్తి ఉచితంగా నిర్వహించిప్రాణాలు కాపాడినందుకు డాక్టర్ మూడే సందీప్, డాక్టర్ మంగిశెట్టి యశోవర్ధన్,అనంతపురంలోనికిమ్స్ సవీరా ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బందిని రోగితోపాటు ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.




# లేట్ బర్త్ సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పడిగాపులు కాస్తున్న విద్యార్థులు

విద్యార్థులతో కిటకిట లాడుతున్న మీ సేవ కేంద్రాలు,తహసిల్దార్ కార్యాలయం - అధిక డబ్బు వసూలు వసూలు చేస్తున్నట్లు తల్లి తండ్రులు ఆరోపణ

**తనకల్లు, నవంబర్ 06(మనంన్యూస్):** మండలంలోని విద్యార్థులు స్కూల్ యాజమాన్యాలు బర్త్ సర్టిఫికెట్ కావాలని నిర్ణయించడంతో విద్యార్థులు, విద్యార్థులు తల్లితండ్రులు ప్రభుత్వ ఆఫీసులు చుట్టూ కొన్ని రోజుల నుండి తిరుగుతున్నా కూడా పని కావడం లేదని బుధవారం విద్యార్థులు తీవ్రఅసహనం సనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా లేట్ బర్త్ సర్టిఫికెట్ల కోసం ప్రొసీజర్స్ ప్రకారం మీసేవ కేంద్రాలలో అప్లికేషన్ ఫిల్ అప్ చేసుకొని సంబంధిత నోటరీ మరియు డాక్యుమెంట్లు ప్రొడ్యూస్ చేసిన అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయానికి అప్లికేషన్ చేయవలసి ఉన్నది, కానీ మీసేవ కేంద్రాలలో రోజులు తరబడి తిరుగుతున్న పని కావటం లేదని, స్థానిక పంచాయతీ అధికారులు కూడా తొందరగా చేయాల్సిన పనిని లేట్ చేస్తున్నట్లు విద్యార్థినుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు, అంతేకాకుండా అప్లికేషన్ పిలప్ చేసి ఆన్లైన్ చేసి ఇవ్వడానికి 300 రూపాయల నుంచి 400 రూపా యలు వసూలు చేసినట్లు, అదే కాకుండా నూరుపాయ లతో పోయే నోటరీ కి 200 నుంచి 300 రూపాయలు అధిక మొత్తంలో కొంతమంది మీ సేవ కేంద్రాల్లో దోచు కుంటున్నారని, ఏది ఏమైనా చదువురాని తల్లిదండ్రులు ఏంచేయాలో తెలీక ఆఫీసుల చుట్టూ తిరు గుతూ తికమక పడుతున్నట్లు సమాచారం, కొన్ని ప్రభు త్వ కార్యాలయాలు కనీసం విద్యార్థులు అని చూడకుండా కొంతమంది చదువు రాని వీఆర్వోలు విసిగిచ్చుకుం టున్నట్లు సమాచారం, ఏది ఏమైనా ఇప్పటికైనా ఈ సేవ కేంద్రాల యజమానులు, స్థానిక పంచాయతీ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు మిగతా పనులు పక్కనపెట్టి విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యార్థులకు తొందరగా లేట్ బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా విద్యార్థుల తల్లి తండ్రులు ఈ సందర్భంగా తెలియజేశారు.





# శ్రీవారి సేవచేసే భాగ్యం కల్పించిన సిఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు



- ఎమ్మెల్యే టిటిడి సభ్యులు ఎం ఎస్ రాజు

**మడకశిర, నవంబర్ 06,మనంన్యూస్:** కలియుగ ప్రత్యేక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సేవచేసే భాగ్యం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారికి మడకశిర ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. బుధవారం ఆయన భక్తి శ్రద్ధలతో టిటిడి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసారు. సాయంత్రం ఆయన మనం ప్రతినిధితో ఫోన్లో మాట్లాడారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సేవ చేసుకునే అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబు వారికి తన జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.శ్రీవారి కరుణకటాక్షంతో ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాలుగా మంచి జరగాలని, మడకశిర ప్రాంత అభివృద్ధికి స్వామి వారి ఆశీస్సులతో తన వంతు బాధ్యతగా పాటుపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిప్పేస్వామి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి, నందికొట్కూరు ఎమ్మెలే జయ సూర్య, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, నందిగామ ఎమ్మెలే తంగిరాల సౌమ్య, సినిమా యాక్టర్ రఘు, సినీ హీరో సప్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# రుచిలో చేదు.. ఆరోగ్యానికి ఎంతో మంచిది



- పలు దీర్ఘకాల రోగాలకు దివ్యఔషదం

**మడకశిర, నవంబర్ 06,మనంన్యూస్:** కాకరకాయ.. రుచికి చేదుగా ఉంటుంది కానీ ఈ కూరగా యలో అద్భుత పోషకాలు, ఔషధ గుణాలు ఉంటాయి. ఆహారంలో భాగంగా తీసుకోవడంవల్ల ఆరోగ్యా నికి చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెప్తున్నారు. అంతేకా కుండా రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగు పరచడం ద్వారా ఇది ఇమ్యూనిటీ పవర్ను పెంచుతుంది.కాకర కాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అలాగే ఎ, సి, 3 విటమిన్లు ఉంటాయి. మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ వంటి ఖనిజాలు, డైటరీ ఫైబర్లకు ఇది మంచి మూలం. కాబట్టి జీర్ణక్రి యకు దోహదం చేస్తుంది. క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్స హిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తుంది. శరీరంలో నొప్పిని, వాపును తగ్గిస్తుంది. బ్లడ్ షుగర్ లెవల్ను నియంత్రించడం కారణంగా ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరుస్తుంది. కాబట్టి దయా బెటిస్ పేషెంట్లకు కాకర కాయ మంచిది.కాకరకాయలో విటమిన్ సి కూడా ఉండటం మూలంగా ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఫలితంగా చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మొటిమలు, స్కిన్ అలెర్జీ లను తగ్గించడంలో సహాయపడు తుంది. ఫైబర్ కంటెంట్ మూలంగా కడుపులో ఉబ్బరం, మలబద్ధకం, అధిక బరువు సమస్యలు దూరం అవుతాయి. కాబట్టి కాకర కాయను ఆహారంలో భాగంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**సమాచార సేకరణ:**

**కె. సిద్దేష్ కుమార్ సీనియర్ జర్నలిస్టు**

# ముదిగుబ్బ మండలాన్ని అభివృద్ధి పరచడమే ధ్యేయం



- రహదారుల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు - ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్

**ముదిగుబ్బ నవంబర్ 5, మనంన్యూస్ :** ముదిగుబ్బ మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యమని ముదిగుబ్బ మండల అధ్యక్షుడు గుడ్డు మరి ఆదినారాయణ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం ముది గుబ్బలోని ఎంపీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద మండలంగా పేరుపొందిన ముదిగుబ్బ భౌగోళికంగానూ వైశాల్యంలోనూ పేరుగాంచింది. అయితే నేటికీ మండలంలోని వివిధ గ్రామాలకు అద్వాన్న స్థితికి చేరుకున్నా యన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయని, పట్టించుకోకపోవడం దారుణ మన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని రహదారుల సమస్యను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్యకుమార్దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. రహదారుల సమస్యలపై మంత్రి సత్య కుమార్ సానుకూలంగా స్పందించారన్నారు. రహదారుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరిపారన్నారు. మంత్రి సహకారంతో ముదుగుబ్బ మండల రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం సుమారు రూ. 5కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం సంతోషదాయకమన్నారు ముదిగుబ్బ మండలం అడవి బ్రాహ్మణపల్లి తాండ సమీపంలో నిర్మించిన మద్దిలేరు ప్రాజెక్టుకు వెళ్లే రహదారిని రూ. 1.70 కోట్ల మేర నిధులు మంజూరు అయ్యాయని వెల్లడించారు. అలాగే తోపాటు మండలంలోని పలు గ్రామాల్లో సుమారు మరో రూ. 3 కోట్ల రూపాయల మేరకు నిధులు విడుదలయ్యాయని వివరించారు. ఈ ప్రభుత్వం నిధులతో పాడైన రహదారులకుమహర్దశపట్టనున్నదని వివరించారు. అదేవిధంగా రానున్న వేసవికాలం దృష్ట్యా ఎక్కడ తాగునీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో మం డలంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ. 1.35 కోట్ల మీరు మేర నిధులు అవసరమని ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగిందన్నారు. ఈ విధంగా మంత్రి సత్య కుమార్ సహకారంతో ముదిగుబ్బ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి కోసం తాను శాయశక్తులా శక్తుల కృషి చేస్తున్నామని ఎంపీపీ తెలిపారు.

# విద్యారంగం సమస్యలపై చలో కలెక్టరేట్

హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్రఅధ్యక్షుడు, బి.మోహన్ నాయక్



**బెలుగుప్ప నవంబర్ 6 మనం న్యూస్ :** మండలకేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో హరితదివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి మోహన్ నాయక్ విద్యార్థులతో కలిసి సమావేశ నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రధానంగా ప్రభుత్వం విద్యపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దీనికి నిదర్శనం ఇంజనీరింగ్, బీఫార్మసి వంటి ఉన్నతమైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్మెంట్, దాదాపు 3400 కోట్లు రుపాయిలు పెండింగ్ ఉన్నా యన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు యవగళం పాదయాత్రలో అధికారంలోకి వస్తే నెలరోజుల్లో ఫీజ్ రియంబర్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వాటి గురించి అసలు మాట్లాడటం లేదని ఇప్పటి కే 2024-2025 విద్యసంవత్సరం ప్రారం భమైనదని, 1,3,5,సెమిస్టర్లకు పరీక్షఫీజులు కట్టా లని యూనివర్సిటీ నుంచి సర్కులర్స్ వస్తున్నాయని ప్రైవేట్ కళాశాల యాజమాన్యం పెండింగ్ ఉన్న మొత్తం డబ్బులు చెల్లించాలని విద్యార్థులపై బత్తిడి చేస్తుందని ప్రభుత్వం డబ్బులు జమచేయడం లేదని డబ్బులు కట్టాలని విద్యార్థులు తల్లిదండ్రులను బత్తిడిచేస్తున్నారని ప్రభుత్వ వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజ్ రియంబర్మెంట్ విడుదల చేయాలని ఆయన కోరారు రేపు రోజు విద్యార్థి సంఘాలు చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కు సంపూర్ణ మద్దతు తెలయ జేసాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాజశేఖర్ ,మణికంఠ ,మనోజ్, భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, రామాంజనేయులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టిటిడి సభ్యులుగా ప్రమాణ స్వీకారం

- కుటుంబ సభ్యులతో కలసి శ్రీవారి దర్శనం - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, నవంబర్ 06,మనంన్యూస్:** తిరుమలతిరుపతి దేవస్థానములు పాలకమండలి సభ్యులుగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రమాణ స్వీకారం చేసారు. తిరుమల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిదానంలో బుధవారం జరిగిన టిటిడి నూతన పాలక మండలి ప్రమాణ స్వీకరోత్సవంలో భాగంగా రాజు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలసి శ్రీ వారిని దర్శించుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. మడకశిర నియోజక వర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే శక్తి, సామర్థ్యలనిచ్చి అన్నివిధాలుగా కాపాడాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు సతీమణి శ్రీమతి ఉమాదేవిరాజు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 11న గుడిబండ చేపలచెరువు బహిరంగ వేలంపాట

- పంచాయతీ కార్యదర్శి ప్రకాష్



**గుడిబండ, నవంబర్ 06,మనంన్యూస్:** ఇదే నెల 11న సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు గుడిబండ మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన గుడిబండ చెరువు లో చేపలు పెంపకం కోసం చేపల చెరువు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఆర్, ప్రకాష్ తెలి పారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ్,ఇఓఆర్డి నాగరాజు నాయక్ సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. 2024,25వ ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి గుడిబండ గ్రామ పంచాయతీ చెరువులో చేప పిల్లలను పెంచు కుని అమ్ముకాలు చేసుకునే దానిలో భాగంగా బహిరంగ వేలం పాట నిర్వహి చనున్నట్లు ఆయన తెలిపారు.వేలం పాటలో పాల్గొనే వారు రూ 10వేలు డిపాజిట్ కట్టి వేలం పాటలో పాల్గొనవలసినదిగా ఆయన తెలిపారు. వేలం పాటలో దక్కించుకున్నవారు అదే రోజున మొత్తం డబ్బులు చెల్లించాలన్నారు.



కళ్యాణదుర్గం నవంబర్ 6 మనం న్యూస్: కళ్యాణదుర్గం స్వాతంత్ర సమరయోధులు ఇండియన్ ఓబయ్య వర్ధంతి ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా పాల్గొని ఆ మహనీయుని త్యాగాలను గుర్తు చేసుకొని నివాళులు సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాల ఎర్రిస్వామి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఐ. సుధీర్ బోయ నాగరాజు తిరుమల వెంకటేశులు గోపారం శ్రీనివాసులు అల్తాఫ్ కె. ఉద్దీప్ సింహ షేక్షావలి అబ్రహం తదితర నాయకులు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది